రోడ్డు తవ్వారు.. తారు మరిచారు!

- పిలాయిపల్లి కాల్వపై వారధుల నిర్మాణం
- రెండేళ్ల క్రితమే పూర్తి
- తవ్విన చోట తారు వేయడంలో జాప్యం
- వాహనదారుల ఇబ్బందులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని పిలాయిపల్లి కాల్వ వెడల్పులో భాగంగా ప్రధాన రహదారు లున్న ప్రాంతాల్లో వంతెనలు నిర్మించారు. చౌటుప్పల్ – భువనగిరి మార్గంలో చిన్నకొండూరు శివారులో, చౌటుప్పల్ – వలిగొండ మార్గంలో ఎస్.లింగోటం శివారులో వంతెనల కోసం రోడ్లను తవ్వారు. కాల్వ ద్వారా నీరు సాఫీగా వెళ్లడం తోపాటు రహదారిపై వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా బ్రిడ్జీల నిర్మాణం పూర్తి చేశారు. వంతెనలు పూర్తయి రెండేళ్లు కావస్తోంది. కానీ, అప్పట్లో తవ్విన రోడ్లకు ఇంకా మరమ్మతులు చేపట్టలేదు. దీంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

దుమ్ము లేస్తోంది

ఈ రెండు మార్గాలు జిల్లా కేంద్రంతో అనుసంధానమై ఉండడంతో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రోడ్డు వేయకపోవడంతో బ్రిడ్జీలు ఉన్న ప్రాంతాల వద్ద వాహనాలు వెళ్లే క్రమంలో విపరీతమైన దుమ్ములేస్తోంది. ఎదురుగా వచ్చే వాహనాలు కన్పించకపోవడంతో ప్రమాదాలు జరుతున్నాయి. వలిగొండ మార్గంలో పరిస్థితి దారుణంగా ఉంది.బ్రిడ్జిలకు ఇరువైపులా తారువేస్తే ఇబ్బందులు తొలిగిపోతాయని పలువురు వాపోతున్నారు. రాత్రి సమయాల్లో రాకపోకలు సాగించే వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.



ఎస్.లింగోటం శివారులో అధ్వానంగా మారిన రోడ్డు



లారీ వెళ్తుండగా.. కమ్ముకున్న దుమ్ము

ఇబ్బందులు పడుతున్నాం

పిలాయిపల్లి కాలువపై బ్రిడ్జిల నిర్మాణం కోసం తవ్విన రోడ్లకు తిరిగి మరమ్మతులు చేయాల్సి ఉంది. పనులు పూర్తయిన వెంటనే తారు వేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కాదు. తారువేయకపోవడంతో వాహనాలు వెళ్లే క్రమంలో విపరీతమైన దుమ్ము లేస్తోంది. దీంతో ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది.



–ఉప్పు భద్రయ్య, వైస్ ఎంపీపీ, చౌటుప్పల్

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. ఆయిల్ ఫెడ్ సంస్థ నుంచి మంజూరైన రూ.10 లక్షల నిధులతో చేపట్టనున్న భవన నిర్మాణ పనులకు ఆదివారం రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువత, విద్యావంతులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక గ్రంథాలయాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. పది వేల పుస్తకాలను సేకరించిన గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోమటి మత్స్యగిరిని అభినందించారు. గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నిరుద్యోగులకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మార్కెట్ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మినర్సింహ్మారెడ్డి, రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కె.అశోక్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, నేవూరి ధర్మేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, లెంకల సుజాత, దబ్బెటి విజయ, కారుపోతుల శిరీషశ్రీనివాస్, మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మినర్సింహా రెడ్డి, రైతు బంధు మండల కోఆర్డినేటర్ కె.సోంమల్లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ్మా, షాహిన్ సుల్తానా, పోలినేని ఆనందమ్మ, నాయకులు కె.ప్రకాష్‌రాయుడు, జంగ శ్రీను, కందుల విక్రాంత్, క్రాంతికిరణ్‌రెడ్డి, అయాజ్, పరమేష్, స్వామిరాయుడు, డైరెక్టర్లు రామలింగం, శ్రీనివాస్, కృష్ణ, నర్సిరెడ్డి, చిలుకమర్రి బాబుచారి, బయ్యని పిచ్చయ్య, పురుగుల మల్లయ్య, బాలెంల మధు, రఘుపతి, కట్ట ఇంద్రజ్యోతి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

క్లుప్తంగా

అందుబాటులో జీలుగ విత్తనాలు

చౌటుప్పల్ : సబ్సిడీ జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి తెలిపారు. స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో ఆదివారం జీలుగు విత్తనాల విక్రయాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వరి కోతల అనంతరం పొలంలో జీలుగు విత్తనాలు చల్లి కలియ దున్నితే భూసారం పెరుగుతుందన్నారు. 30కిలోల బస్తా రూ.843లకు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, సీఈఓ ఎరుకల రమేష్, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు రెడ్డి సంఘం సమావేశం

వలిగొండ : ఈ నెల 16 న మండలకేంద్రంలో నిర్వహించనున్న రెడ్డి సంఘం సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు గూడూరు జంగారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ సాధన కోసం, గ్రామ కమిటీల బలోపేతం చేయడానికి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

వలిగొండ : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వైద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు కోరారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి 25 వరకు భువనగిరి వెన్నెల కాలేజీలో నిర్వహించనున్న శిక్షణ తరగతులకు 200 మంది ప్రతినిధులు హాజరవనున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు



సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

రామన్నపేట : కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం మండంలోని సిరిపురం, వెల్లంకి, ఉత్తటూరు, దుబ్బాక గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో పున్న నారసింహా, గుండాల సతీష్, మిర్యాల నరేష్, వెంకటేష్, పున్న వెంకటేశం, అమరేందర్, యాదగిరి, పోచబోయిన పరమేష్, లింగారెడ్డి, గంజి భాస్కర్, అయిటి పాముల పెద్దులు, సాగర్ల సైదులు, పోచబోయిన స్వామి, వనం నర్సింహా, మధు, ఆవనగంటి ప్రవీన్, కర్రె సతీష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మన్న వర్ధంతి సభ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

మోటకొండూర్: ధర్మన్న 18వ వర్ధంతి సభ కరపత్రాలను మోటకొండూర్ మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. మే 18న ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో జరిగే సభకు కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిరబోయిన కొమురయ్య, సాదుల శ్రీకాంత్, అరుణ్‌కుమార్, ఉపేందర్, మహేందర్, అంకయ్య తదితరులున్నారు.

మదర్స్ డే వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మహిళలు

రామన్నపేట : మండలకేంద్రంలోని జాయింట్‌గాస్పెల్ చర్చిలో మదర్స్ డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో రిటైర్డ్ అధ్యాపకురాలు సోత్రమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీలను జయప్రదం చేయాలి

మోటకొండూర్: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 16, 17వ తేదీల్లో నిర్వహించనున్న మండల స్థాయి క్రీడా పోటీలను జయప్రదం చేయాలని ఎంపీడీఓ వీరస్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 15– 36 వయసు గల వారు క్రీడల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్ అందించడంతో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయికి అర్హత పొందుతారని తెలిపారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

మోత్కూరు: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని అనాజీపురం గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయం పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఉప్పల లక్ష్మమ్మయాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, గోరుపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కొల్లు శంకర్, దేవర శ్రీశైలం, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, మాజీ చైర్మన్లు టి.మేఘారెడ్డి, మహేంద్రనాథ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, నేవూరు ధర్మేందర్‌రెడ్డి, కల్యాణ్‌చక్రవర్తి పాల్గొన్నారు.

కనులపండువగా విగ్రహ ప్రతిష్ఠాపన

అడ్డగూడూరు : మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే గాదరి కిశోర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారగోని అంజయ్య సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు,ఎంపిటీసీ ఉంపేద్ర రమేష్, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోద్య, మాజీ మార్కెట్‌చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అడ్డగూడూరు : పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

గ్రంథాలయానికి ర్యాక్స్ బహూకరణ



ర్యాక్స్ బహూకరిస్తున్న అన్నందాస్ విద్యాసాగర్

మోత్కూరు : మోత్కూరు శాఖ గ్రంథాలయానికి మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ 1వ వార్డు అధ్యక్షుడు అన్నందాసు విద్యాసాగర్ తన తల్లి అన్నందాసు అనంత చేతుల మీదుగా ఆదివారం రెండు ర్యాక్స్ బహూకరించారు. కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ కోమటి మత్స్యగిరి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్వల ప్రకాష్‌రాయుడు, మాజీ ఎంపీటీసీ జంగ శ్రీను, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, గ్రంథాలయ వైస్ చైర్మన్ పోలినేని స్వామిరాయుడు, అన్నందాసు రామలింగం, డైరెక్టర్స్ శ్రీనివాస్, నిలిగొండ కృష్ణ, దేవరపల్లి నర్సిరెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు షాహిన్ సుల్తానా, పోలినేని ఆనందమ్మ, మజీద్, రమేష్, మర్రి ఆనందం, పురుగుల మల్లయ్య, పాండు, బాబుచారి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం

రాజాపేట : మండలంలోని పాముకుంట గ్రామంలో కొలువుదీరిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం అలివేలు మంగ, పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణమహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవార్లకు వడిబియ్యం పోశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాపోలు అమరేందర్ రెడ్డి, శివశంకర్ గౌడ్, ఎడ్ల బాలలక్ష్మి, నీలం అశోక్ గౌడ్, శివ గౌడ్, జన్నపల్లి కవితారవీందర్ రెడ్డి, ఎడ్ల స్వాతి, జన్నపల్లి లక్ష్మారెడ్డి, బోగ జ్ఞానేందర్, నగేష్, తిరునహరి నరేష్, బాలరాజు రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

పలువురికి ఆర్థికసాయం అందజేత



ఆత్మకూరు(ఎం) : ఆర్థికసాయం అందజేస్తున్న ఎంపీటీసీ యాస కవిత

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన మాంద్ర లక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. నిరుపేద కుటుంబం కావడంతో మృతురాలి కుటుంబ సభ్యులకు ఎంపీటీసీ యాస కవిత ఆదివారం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి తదితరులున్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంగడీ బజార్‌కు చెందిన నిరుపేద కార్మికుడు ఇక్కిరి యాకయ్య అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించారు. అనంతరం 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి రూ.2 వేలు, సెంట్రింగ్ మేస్త్రి పాపయ్య, మేడె అచ్యుతం రూ.వెయ్యి చొప్పున అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ పురుగుల మల్లయ్య, నాయకులు కూరెళ్ల సైదులు, కూరెళ్ల నాగరాజు, కూరెళ్ల రమేష్, చెడిపల్లి యాదగిరి, కూరెళ్ల యాదయ్య, వడ్డెపల్లి యాదగిరి, కూరెళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్స్‌కు తాళాలు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో వేల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లు పనిచేస్తలేవు. దీంతో వాటిని వాడకుండా టాయిలెట్స్ కు తాళాలు వేశారు. దీంతో రైల్వే స్టేషన్‌కు వచ్చే జనం టాయిలెట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్లే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు టాయిలెట్ల కోసం ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితి ఉంది. కొంతమంది ప్రయాణికులు పక్కనే ఉన్న చెట్ల పొదల్లో ఒకటి, రెండు కానిస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు కంప్లయింట్ చేసినా పట్టించుకోవడం లేదని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు.



తాళం వేసి ఉన్న మరుగుదొడ్లు

మత్స్యగిరి ఆలయంలో విశేష పూజలు



పల్లకి సేవ నిర్వహిస్తున్న వేద పండితులు

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉదయం దుష్టగహ , సకల శత్రుబాధ నివారణ, శ్రీ మన్యసూక్త హోమం నిర్వహించి శ్రీ మత్స్యగిరి క్షేత్రపాలకుడైన శ్రీ అభయ ఆంజనేయ స్వామికి పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు 108 కలశాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, భక్తులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

కనులపండువగా హనుమాన్ జయంతి

భువనగిరి : పట్టణ శివారులోని మాసుకుంటలో గల శ్రీ ఆంజనేయ సహిత రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ దీపారాధన చేసి పూజలను ప్రారంభించారు. అనంతరం ఆలయ పూజారులు కృష్ణపండ, శ్యామ్ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ తంగళ్లపల్లి రవికుమార్, మున్సిపల్‌కో ఆప్షన్ సభ్యులు రమేష్, ఉద్యోగ ఐకాస జిల్లా చైర్మన్ మండడి ఉపేందర్‌రెడ్డి, ఆలయ కమిటి సభ్యులురాజు, కృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని శ్రీరామనగర్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీచైర్మన్ కృష్ణ, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, నాగభూషనం, నాగేందర్, ధనుంజయ్య, చెన్న మహేష్, శ్రీధర్, స్వామి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట పట్టణంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గుండ్లపల్లి నుంచి యాదగిరిపల్లి శివాలయం వరకు హనుమాన్ శోభాయాత్ర కొనసాగించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధ, కాంగ్రెస్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ తెలంగాణ సహకార్యదర్శి తోట భానుప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షులు బూడిద నరేష్, పట్టణ అధ్యక్షుడు సాయికిరణ్, భజరంగ్ దళ్ పట్టణ అధ్యక్షుడు కంసాని హరీష్, జిల్లా అధ్యక్షుడు కోకల సందీప్, మండల అధ్యక్షులు దూసరి ప్రవీణ్, సంతోష్, సాయి, సందీప్, ప్రవీణ్, శివ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పట్టణ కేంద్రంలోని శ్రీ పెరుమాండ్ల ఆంజనేయస్వామి, పాటిమీది భక్తాంజనేయస్వామి దేవాలయాల్లో వేడుకలు వైభవంగా జరిగాయి. ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి, పీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు సందగళ్ల విజయసతీష్, దండ హిమబిందుఅరుణ్‌కుమార్, బొడిగె అరుణబాలకృష్ణ, తాడూరి శిరీషపరమేష్, పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో దేవాలయాల అధ్యక్షుడు సందగళ్ల నాగరాజుగౌడ్, ఉప్పు ఆంజనేయులు, ప్రధానకార్యదర్శులు పోలోజు శ్రీనివాస్‌చారి, ఊడుగు రమేష్, గౌరవ సలహాదారులు ముత్యాల భూపాల్‌రెడ్డి, గోశిక భిక్షపతి, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్, స్థానికులు మంచికంటి భాస్కర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, సూర్య శ్రీనివాస్‌చారి, సోమవరపు సత్తయ్య, చంద్రయ్య, కొలను రాందాసు, నామని వీరేశం, బాలరాజు, యాదగిరి, సాయిలు ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని భక్తాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం విశ్వహిందూపరిషత్, భజరంగదళ్ సంయుక్త ఆధ్వర్యంలో హనుమాన్ జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి మేలుకొలుపు, ధ్వజారోహణం, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, ఆంజనేయస్వామికి అభిషేకం, అష్టోత్తర శతనామావళి పత్రిపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోరక్ష ప్రముఖ్ బల్ల దుర్వాసులు, వీహెచ్‌పీ అధ్యక్షుడు కటకం తుకారాం, ప్రధానకార్యదర్శి ఎలగందుల నర్సింహ, రుద్ర వెంకటయ్య, భోగ శేఖర్, రుద్ర బాలరాజు, నోముల అశోక్, కాముని మనోజ్, గుర్రం కృష్ణ, చిట్టిపోలు గోవర్ధన్, సీత సత్యనారాయణ, రవ్వ లక్ష్మయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : హనుమాన్ జన్మనక్షత్ర వేడుకలను ఆదివారం మండల వ్యాప్తంగా కనులపండువగా నిర్వహించారు. సుప్రభాత సేవల అనంతరం ఆలయ పూజారులు నాగ సీతారామశాస్త్రి, మోత్కూరి రాజేంద్రశాస్త్రి ఆధ్వర్యంలో మూల విరాట్టులకు పంచామృత అభిషేకాలు ఆకుపూజలు నిర్వహించారు. సామూహిక హోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రవ్వ అనసూయ, ఆలయ చైర్మన్ కొంపల్లి విజయానందం, నాయకులు నకిరేకంటి మొగులయ్య, గోదాసు పృథ్వీరాజ్, వెంకటేష్, లవనం ఉపేందర్, శ్రీనివాస్, సుదేష్, నాగభూషణం, రమేష్, ప్రసాద్, వెంకటయ్య, సందీప్, మధు, నర్సింహ, వనం సత్తయ్య, దేప విజయభాస్కర్‌రెడ్డి, స్వామి, శ్రీనివాస్, జంగయ్య, సరిత, జయలక్ష్మీ, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని బీబీనగర్, కొండమడుగు, వెంకిర్యాల, గూడూరు గ్రామాల్లో ఆదివారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపించారు. కార్యక్రమంలో పలు ఆలయాల చైర్మన్లు దేశం శ్రీనివాస్‌గౌడ్, రాచమల్ల లక్ష్మీపద్మావతిశ్రీనివాస్, సర్పంచ్ లతరాజేష్, నాయులు సంజీవరెడ్డి, పెంటయ్య, శ్రీరాములు, కృష్ణమూర్తి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని లింగరాజుపల్లిలో ఆదివారం హనుమాన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నంగునూరి రమేష్, కావటి మల్లేశం, దుర్గం ఐలమ్మ, దుర్గం యాదమల్లు, ఎర్ర యాదిరెడ్డి, మెట్టు కృష్ణారెడ్డి, అంబోజి రమేష్, మెట్టు తిరుమలరెడ్డి తదితరులున్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంతో పాటు జనగాం, ఆరేగూడెం, మహ్మదాబాద్ గ్రామాల్లో ఆదివారం హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అర్చనలు, అభిషేకాలు చేశారు. భక్తులకు అన్నాదానం చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. మహ్మదాబాద్‌లో ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీ పుట్ట హనుమాన్ దేవాలయం, శ్రీ వేంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయాలతో పాటు రామకృష్ణసాయి మందిరంలో ఆదివారం హనుమాన్ జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు, చందనాభిషేకం, అర్చనలు, అష్టోత్తర శతనామావళి, పత్రపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ పూజారులు చలివేదుల రాజేశ్వర శర్మ, రామకృష్ణ శర్మ, మధుసూధన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని పలు ఆలయాల్లో ఆదివారం హన్‌మాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకు పూజ, హోమ పూజలు చేసి అన్నదానాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మర్యాల అలయ అర్చకులు శశిధర్ శర్మ, జెట్టా రమేష్ గురుస్వామి, గంగిశెట్టి చంద్రశేఖర్, ప్యారారం రాములు, లింగయ్య, దేవేందర్, మ్యాకల మల్లేష్, పుండరి, కోరబోయిన శ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి,జూపల్లి నర్సింహ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో హనుమాన్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్, బీజేపీ అధికార ప్రతినిధి డొంకెన రాజుగౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, విశ్వహిందు పరిషత్ మండల అధ్యక్షుడు ఇమ్మడి సంతోష్, శ్రీనివాస్, కళాశికం జగదీష్, సందీప్‌చారి, క్రాంతికుమార్, ప్రవీన్, శివ, శివకాంత్, కుందకూరి వేణు పాల్గొన్నారు.



భువనగిరి : హనుమాన్ జయంతి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



భూదాన్‌పోచంపల్లి : హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న భక్తులు



చౌటుప్పల్ : హోమం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు



తుర్కపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న హనుమాన్ భక్తులు



రాజాపేట : పూజలు చేస్తున్న భక్తులు



సంస్థాన్‌నారాయణపురం : పూజలు నిర్వహిస్తున్న పాల్వాయి స్రవంతి

ఈదమ్మకు బోనాలు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఈదమ్మ అమ్మవారి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులుకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం మహిళలు బోనాలను ఎత్తుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమంలో పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



బోనాలు తీసుకుని వెళ్తున్న మహిళలు

నేడు ఎమ్మెల్యే పర్యటన

మునుగోడు : నియోజకవర్గ కేంద్రంలో పలు అభివృద్ధి పనులతోపాటు సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించేందుకు సోమవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మునుగోడుకు రానున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డిఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించిన అనంతరం నల్లగొండ రోడ్డులోని బ్రిడ్జి నుంచి రైస్ మిల్లుల వరకు రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా మునుగోడు, చండూరు మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నూతన బ్రిడ్జి నిర్మించాలి

గుండాల : గుండాల–నూనెగూడెం గ్రామాల మధ్య నూతన బ్రిడ్జి నిర్మించాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ అన్నారు. ఆదివారం గుండాల–నూనెగూడెం గ్రామాల మధ్య శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిని పరిశీలించారు. తక్షణమే బ్రిడ్జి నిర్మాణ పనులకు నిధులు కేటాయించాలని కోరారు. ఆయన వెంట లక్ష్మారెడ్డి, పరశురాములు, కనకారెడ్డి, రాజశేఖరరెడ్డి తదితరులున్నారు.



బ్రిడ్జిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్